FLASH EDITION
WWW. AMMADAILY.COM
EVENING 5PM
AMMA NEWS
డిజిటల్
ఆదివారం
23 జూన్ 2024



# రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

నామినేటెడ్ పోస్టులు, మంత్రి వర్గ విస్తరణపై చర్చ

2లో



# సారు.. కారు.. నేతల పరారు

కేసీఆర్ కాల్.. నేతల నో రెస్పాన్స్!

2లో

# జూలై 2న మంత్రివర్గ విస్తరణ?



## సుదర్శన్ రెడ్డికి హెూంశాఖ దక్కుతుందని ప్రచారం

- సిటీ నుండి దానంకు ఛాన్స్
- మున్నూరుకాపు కోటాలో ఒకరికి పక్కా
- దానంతో పాటు గంగుల కమలాకర్ పేరు కూడా పరిశీలన
- గంగుల చేరిక ఖరారైందంటున్న నేతలు
- రెడ్లకు రెండు బెర్త్ లు.. రేసులో సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పోచారం, మల్ రెడ్డి
- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ కు అవకాశం
- మంత్రి పదవి కోసం గడ్డం వినోద్, ప్రేమ్ సాగర్ రావు తీవ్ర ప్రయత్నాలు
- బీఆర్ఎస్ ఎల్పీ విలీనానికి ముమ్మర ప్రయత్నాలు..
- చేరబోయే నేతల్లో పలువురికి కీలక అవకాశాలు
- ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులు చేర్పులు
- హెూం, విద్యాశాఖ, మునిసిపల్ కీలక నేతలకు అప్పగించే అవకాశం
- జిల్లా ఇన్ ఛార్జి మంత్రుల్లోనూ మార్పులు

“ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం దాదాపు ఖరారైనట్లు కాంగ్రెస్ వర్గాల్లో వినబడుతోంది. ఆరుగురు మంత్రులను నియమించేందుకు ఏఐసీసీ, పీసీసీ స్థాయిల్లో కసరత్తుజరుగుతోంది. ఏఐసీసీ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ ఉండటంతో మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని యోచిస్తున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

అమ్మన్యూస్ – హైదరాబాద్

2లో



4లో

# బీజేపీ అధ్యక్ష పదవిపై రచ్చ

రాజేందర్ వర్సెస్ రాజాసింగ్

ఫైటర్ కావాలన్న రాజాసింగ్



4లో

కౌశిక్ రెడ్డి, జోగినపల్లిలకు

# పొన్నం షాక్

ఆరోపణలపై నోటీస్



సూపర్ -8 గ్రూప్ -2లో ఇంగ్లాండ్ వర్సెస్ యూఎస్ఏ రాత్రి 8 గంటలకు మ్యాచ్

4లో

# జూలై 2న మంత్రివర్గ విస్తరణ?

## సుదర్శన్ రెడ్డికి హెూంశాఖ దక్కుతుందని ప్రచారం

- సిటీ నుండి దానంకు ఛాన్స్.. మున్నూరుకాపు కోటాలో ఒకరికి పక్కా
- దానంతో పాటు గంగుల కమలాకర్ పేరు కూడా పరిశీలన
- గంగుల చేరిక ఖరారైందంటున్న నేతలు
- రెడ్లకు రెండు బెర్త్ లు.. రేసులో సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పోచారం, మల్ రెడ్డి
- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ కు అవకాశం
- మంత్రి పదవి కోసం గడ్డం వినోద్, ప్రేమ్ సాగర్ రావు తీవ్ర ప్రయత్నాలు
- బీఆర్ఎస్ ఎల్పీ విలీనానికి ముమ్మర ప్రయత్నాలు.. చేరబోయే నేతల్లో పలువురికి కీలక అవకాశాలు
- ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులు చేర్పులు
- హెూం, విద్యాశాఖ, మునిసిపల్ కీలక నేతలకు అప్పగించే అవకాశం
- జిల్లా ఇన్ ఛార్జి మంత్రుల్లోనూ మార్పులు



**(అమ్మన్యూస్ - హైదరాబాద్ ):** రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం దాదాపు ఖరారైనట్లు కాంగ్రెస్ వర్గాల్లో వినబడుతోంది. ఆరుగురు మంత్రులను నియమించేందుకు ఏఐసీసీ, పీసీసీ స్థాయిల్లో కసరత్తుజరుగుతోంది. ఏఐసీసీ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ ఉండటంతో మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని యోచిస్తున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గతేడాది డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టిలతో పాటు 11 మందికి మాత్రమే మంత్రివర్గంలో చోటు కల్పించారు. మరో ఆరుగురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి వేచి చూసే ధోరణలో ముందుకు వెళుతున్నారు. ఏఐసీసీ ఇచ్చే మార్గదర్శకాలను అనుసరించి ముందుకు వెళ్లాలని ఆయన యోచిస్తున్నట్లు సమాచారం. కీలకమైన హెూం శాఖ, విద్యా శాఖ, మున్సిపల్, కార్మిక శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల నియమావళి ముగియడంతో సీఎం పాలనపై దృష్టి సారించారు. మరోవైపు ఖాళీ పదవుల భర్తీ పూర్తిచేయకముందే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువమందిని కాంగ్రెస్ లోకి తీసుకోవాలని, స్థానిక ఎన్నికలను పరిగణనలోకి తీసుకునే ఈ ప్రక్రియ పూర్తిచేయాలని భావిస్తున్నారు.

**విస్తరణపై సీఎం కసరత్తు...**

ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీల్లో తలమునకలైన సీఎం, మంత్రుల నియామకాల అంశంపైనా దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల ముందు ఇచ్చిన నామినేటెడ్ పదవుల్లో కొన్నింటిపై కొందరు మంత్రులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో మార్పులు చేర్పులు చెయ్యాలన్న యోచనతో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ 37 నామినేటెడ్ పదవుల్లో కొన్నింటిని తొలిగించాల్సి వస్తే, వాటి స్థానంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన, చేస్తున్న వారిని చేర్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఒకట్రెండు రోజుల్లో అది కూడా పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక మంత్రివర్గ విస్తరణపై కసరత్తు పూర్తి చెయ్యాల్సి ఉంది. ఇప్పటికే అధిష్ఠానం వద్ద కూడా మంత్రివర్గ కూర్పుపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆరుగురు మంత్రులను విస్తరణలో భర్తీ చేయాల్సి ఉంది. మంత్రి పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్యేల సంఖ్య మాత్రం చాంతాడంత ఉంది. కానీ 6 మంత్రి పదవుల్లో రెండు రెడ్డి సామాజిక వర్గానికి, రెండు బీసీలకు, ఒకటి లంబాడీకి, మరొకటి మైనారిటీకి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. కీలకమైన హెూం శాఖను బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డికి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్ నుండి దానం నాగేందర్ కు బెర్త్ ఖరారు కావొచ్చని చెబుతున్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా పార్టీలో చేరితో మంత్రివర్గంలో స్థానం కోసం పరిశీలించవచ్చని అంటున్నారు. రానున్న రోజుల్లో బిజెపిని ఎదుర్కొనే విధంగా వ్యూహరచన జరుగుతోంది.

### ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు పీసీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఏఐసీసీ హామీతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు కూడా మంత్రి పదవుల కోసం వేచి చూస్తున్నారు. ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసుకుంటున్నారు. అయితే పోటీ పడుతున్న నలుగురు రెడ్డి సామాజికవర్గ నాయకుల్లో ఇద్దరికి మంత్రి వర్గంలో చోటు దక్కుతుంది. మరో ఇద్దరిలో ఒకరికి డిప్యూటీ స్పీకర్, ఇంకొకరు ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమితులయ్యే అవకాశం కనిపిస్తోంది. అదేవిధంగా మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి ముదిరాజ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలకు మంత్రి పదవులు వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఏదైనా కారణాలతో సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కకపోతే ఎమ్మెల్సీ మహేశ్కుమార్ గౌడ్కు మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. మాజీ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి పేరు కూడా పరిశీలనకు రావొచ్చని చెబుతున్నారు. ఇక సిటీ నుండి ఐదారుగురు ఎమ్మెల్యేలు చేరనున్న నేపథ్యంలో పలు పదవులు వీరికి దక్కవచ్చు. పూర్తిస్థాయి మంత్రివర్గం ఏర్పడిన ఇన్ ఛార్జి మంత్రుల్లోనూ మార్పులు చేర్పులు జరుగుతాయని, పలువురు మంత్రుల శాఖల్లోనూ మార్పులు జరుగుతాయని ప్రభుత్వవర్గాల్లో చర్చ జరుగుతోంది.

# సారు.. కారు..
# నేతల పరారు

- కేసీఆర్ కాల్.. నేతల నో రెస్పాన్స్!
- గులాబీ దళపతి ఫోన్ చేసినా అందుబాటులోకి రాని ఎమ్మెల్యేలు
- పోచారం జంపింగ్‌తో ప్రత్యేక దృష్టిసారించిన అధినేత
- అయినా కానరాని ఫలితం
- కేటీఆర్, హరీశ్‌రావులు సైతం ఫాంహౌస్‌లో భేటీలు
- ఇదీ గులాబీ దళంలో ప్రస్తుత పరిస్థితి

**(అమ్మన్యూస్, హైదరాబాద్):** సారు.. కారు.. జోరు.. ఇది ఒకప్పటి మాట... ఇప్పుడు సారు.. కారు.. బేజారు.. నేతల పరారు.. ఇప్పటి మాట... అవును బీఆర్ఎస్ పార్టీలోని తాజా పరిస్థితులను చూస్తే ఇదే నిజమని అంటున్నారు సొంత పార్టీలోని ముఖ్యులు. బీఆర్ఎస్ పార్టీలో విచిత్ర పరిస్థితి చోటుచేసుకుంటోందని చెబుతున్నారు. దీనికంతటికీ కారణం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేతే కారణమన్న టాక్ వినిపిస్తోంది. అందితే జుట్టు.. లేదంటే కాళ్లు.. ఆయన నైజమని బాహాటంగా కామెంట్ చేస్తున్నారు. ఎందుకీ మాట అనాల్సి వస్తుందంటే ఇప్పుడు ఆయన చేసే చర్యలు అలా ఉన్నాయి. మొన్న మొన్నటి వరకు.. అంటే అధికారం పోయేంత వరకు ఏ రోజైనా పార్టీ నేతలతో భేటీ అయ్యారా? కనీసం ఎమ్మెల్యేలతో అయినా మాట్లాడారా? లేకపోవడం ఇందుకు కారణం.



### ముందు కాంగ్రెస్.. వెనుక బీజేపీ..

అయితే కేసీఆర్‌కు రెండు రకాల టెన్షన్స్ మొదలైనట్టు తెలుస్తోంది. ఓ వైపు కాంగ్రెస్.. మరోవైపు బీజేపీ.. అవును.. బీజేపీ కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై నజర్ పెట్టింది. రెండు పార్టీలు కూడా ఆపరేషన్ ఆకర్‌ష్ మొదలుపెట్టాయి. ఒకటి రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ.. మరొకటి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ..దీంతో చాలా మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీలో చేరాలన్న దానిపై లెక్కలు వేసుకుంటున్నట్టు సమాచారం. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు నజర్ పెట్టినట్టు తెలుస్తోంది. అలాంటి నేతలంతా త్వరలో కాషాయ కండువా కప్పుకోవడం ఖాయంగా కనిపిస్తుంది. కానీ మెజార్టీ ఎమ్మెల్యేల చూపు కాంగ్రెస్‌వైపే ఉన్నట్టు సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే జోరుగా మంతనాలు నడుస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండే ఓ అగ్రనేత ఈ వ్యవహారాలను చక్కదిద్దుతున్నట్టు తెలుస్తోంది.

కేసీఆర్‌లో టెన్షన్ మొదలైనట్లు పార్టీలోని సన్నిహితుల సమాచారం.

### కేసీఆర్ కాల్ చేసినా..

ఇప్పుడు పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా ఫోన్ చేసినా ఎమ్మెల్యేలు, నాయకులు అందుబాటులోకి రావడంలేదంట. ఎందుకంటే ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు నేరుగా కేసీఆర్ రంగంలోకి దిగినా ఎవరూ అందుబాటులోకి రావడం లేదని ప్రస్తుతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లో వినిపిస్తున్న టాక్.

### బీఆర్ఎస్ కుంభస్థలంపైనే కాంగ్రెస్ కన్ను..

కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలి అన్నట్టుగా కాంగ్రెస్ వ్యూహాలు కనిపిస్తున్నాయి. ఏకంగా బీఆర్ఎస్ కీలక నేత, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి కండువా కప్పేశారు సీఎం రేవంత్ రెడ్డి.. ఆ వెంటనే ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జనారెడ్డితో భేటీ అయ్యారు. చూస్తుంటే ఉన్న 38 మంది ఎమ్మెల్యేల్లో ఓ 25 మంది వరకు జంప్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో సీన్‌లోకి కేటీఆర్.. ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీశ్‌రావు ఎంట్రీ ఇచ్చారు. కానీ పనవ్వడం లేదు.. ఎమ్మెల్యేలను కాపాడుకోలేని పరిస్థితి ఉన్నట్టు కనిపిస్తుంది. దీంతో ఆఖరిగా.. బ్రహ్మాస్త్రంగా కేసీఆరే నేరుగా రంగంలోకి దిగారు. పదేళ్ల తన పాలనలో ఎమ్మెల్యేలతో కేసీఆర్ మాట్లాడింది. తక్కువే.. అది కూడా వేళ్లపై లెక్కపెట్టే అన్నిసార్లు జరిగాయి ఆ సమావేశాలు. వారు అపాయింట్‌మెంట్ కోరినా ఇవ్వలేదన్న ఆరోపణలు ఎన్నో.. కానీ ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కేసీఆరే నేరుగా ఫోన్ చేసినా.. ఎవ్వరూ పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ఎమ్మెల్యే జంపింగ్స్‌తో

### కేటీఆర్, హరీశ్‌రావు భేటీ..

ఫామ్‌హౌస్‌లో హరీష్‌రావు, కేటీఆర్‌తో ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. అసలు ఎమ్మెల్యేలను ఆపడం ఎలా అనే టాపిక్‌పై వారి చర్చ. ఎందుకంటే పోచారం లాంటి నేతే కాంగ్రెస్ చేరడం అనేది కేసీఆర్‌కు అస్సలు మింగుడు పడని అంశం. దీంతో ఇతర ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటని ఆరా తీశారు. జంప్ అయ్యే ఎమ్మెల్యేల లిస్ట్ తయారు చేశారు. వారికి నేరుగా కేసీఆర్ ఫోన్ చేసి మాట్లాడినట్టు సమాచారం. పార్టీ మారవద్దని కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాలని హితబోధ చేసినట్టు వినికిడి. అయితే వారిని ఫామ్‌హౌస్‌కు రమ్మని పిలిచినా.. ఒక్కరు కూడా పట్టించుకోలేదని, ఎవరూ రావడంలేదని సమాచారం.

# ప్రమాణానికి సిద్ధమా

## మంత్రి పొన్నం లీగల్ నోటీసులపై ఎమ్మెల్యే క్లారిటీ

### డబ్బులు తీసుకోలేదని ప్రమాణం చేయాలని సవాల్



**అమ్మన్యూస్, హైదరాబాద్ :** ఓవర్ లోడ్ ఫ్లై యాష్ రవాణా ఆరోపణలపై తనకు మంత్రి పొన్నం ప్రభాకర్ లీగల్ నోటీసులు పంపించారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. లీగల్ నోటీసులకు మా లీగల్ టీమ్ చట్ట ప్రకారం సమాధానం చెప్తుందని పేర్కొన్నారు. అధిక లోడ్ తో లారీలు నడిపవచ్చా...? అన్న విషయంపై బాధ్యత కలిగిన రవాణా మంత్రిగా పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలన్నారు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. మంత్రి ప్రమేయం లేకపోతే ఓవర్ లోడ్ లారీలపై చర్యలు ఎందుకు తీసుకొవడం లేదని నిలదీశారు. ఫ్లై యాష్ రవాణాలో పొన్నం ప్రభాకర్ డబ్బులు తీసుకోకపోతే బుధవారం టీటీడీ వెంకటేశ్వరస్వామి టెంపుల్ లో ప్రమాణానికి సిద్ధమా అని కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం రోజు పొన్నం ప్రభాకర్ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి వచ్చి ప్రమాణం చేయాలని లేకపోతే మరిన్ని నిజాలు బయటపెడతానని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

# కౌశిక్ రెడ్డి.. జోగినపల్లి సంతోష్‌కు పొన్నం షాక్

### మంత్రి పొన్నంపై ఎమ్మెల్యే ఆరోపణలు.. నోటీసులు పంపిన మంత్రి



**అమ్మన్యూస్, హైదరాబాద్:** రామగుండం ఎన్టీపీసీ నుంచి ఉత్పత్తి అయ్యే ఫ్లై యాష్ తరలింపులో అక్రమాలు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. లారీల నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్ కమిషన్ తీసుకుంటున్నారని మండిపడ్డారు హుజురాబాద్ ఎమ్మెల్యే. ఆ వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్‌గా తీసుకున్నారు. నిరాధార ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తన లాయర్ ఈటోరు పూర్ణచందర్ రావు తరఫున లీగల్ నోటీసులు పంపించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు ఆ వార్త ప్రసారం చేసిన టీ న్యూస్ ఛానెల్‌కు కూడా నోటీసులు అందజేశారు. నమస్తే తెలంగాణ దిన పత్రిక చీఫ్ ఎడిటర్ తిగుళ్ళ కృష్ణమూర్తి , తెలంగాణ పబ్లికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి లీగల్ నోటీసులు ఇచ్చారు. 'ఫ్లై యాష్ ఎన్టీపీసీ నుంచి ఉత్పత్తి అవుతుంది. వినియోగించుకోవడానికి వీలుండదు. టెండర్ల ద్వారా ఉచితంగా సరఫరా చేస్తారు. రోడ్ల నిర్మాణం, బ్రిక్స్ తయారీకి ఫ్లై యాష్ ఉపయోగిస్తారు. రామగుండం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్తుంది. లారీలలో ఎంత ఫ్లై యష్ వెళ్తుందనే అంశాన్ని ఎన్టీపీసీ చూసుకుంటుంది. ఫ్లై యాష్ ఎక్కడ లోడింగ్ అవుతుందో అక్కడ అడగాలి. ఆ లారీలను కౌశిక్ హుజురాబాద్‌లో ఆపి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఆరోపణలు చేయడం సరికాదు. ఆ లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్తున్నాయని, ప్రతి లారీకి డబ్బులు తీసుకుంటూ పంపిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధార ఆరోపణలు చేశారు. రోజుకు వేల మెట్రిక్ టన్నుల ఫ్లై యాష్ వెళ్తుంటుంది. వ్యక్తిగత కక్షతో.. రాజకీయంగా ఎదుర్కోలేక మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి లీగల్ నోటీసులు ఇచ్చాం. అది ప్రసారం చేసిన టీ న్యూస్ ఛానెల్, నమస్తే తెలంగాణ దిన పత్రికకు లీగల్ నోటిసులు పంపించాం అని' అడ్వకేట్ ఈటోరు పూర్ణచందర్ రావు స్పష్టం చేశారు.

# బిజెపి అధ్యక్ష పదవిపై రచ్చ

### రాజేందర్ వర్సెస్ రాజాసింగ్.. ఫైటర్ కావాలన్న రాజాసింగ్

### స్ట్రీట్ ఫైటరా అంటూ ఈటల సంచలన కామెంట్స్

### తీవ్ర ప్రయత్నాల్లో ఎంపీలు ఎమ్మెల్యేలు

### రేసులో హేమాహేమీలు





**అమ్మన్యూస్, హైదరాబాద్:** కాషాయంలో కయ్యం ముదురుతోంది. తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతున్న పార్టీ అధ్యక్ష పదవి దక్కించుకునేందుకు ఎవరికి వారి ప్రయత్నాలను ముమ్మరం చేయడంతో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గతంలో అధ్యక్ష పదవిపై ఇంతటి తీవ్ర పోటీ ఎప్పుడూ లేదని, నేతలు కొంత సంయమనం పాటించకపోతే పార్టీ ప్రతిష్ట ప్రజల్లో పలుచనయ్యే ప్రమాదం ఉందని సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కడంతో పార్టీ అధ్యక్ష పీఠం మార్పు తప్పనిసరైంది. ఈ నేపథ్యంలో అధ్యక్ష పీఠం దక్కించుకునేందుకు నేతలు ఎవరికి వారుగా ప్రయత్నాలను ముమ్మరం చేయడంతో పాటు అధిష్టానం వద్ద మార్కులను కొట్టేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మొదటి నుంచీ హిందూత్వ భావజాలంతో ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అధ్యక్ష పీఠాన్ని ఎవరికి కట్టబెడితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని తనదైన శైలిలో వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో దుమారాన్ని రేపాయి. రాష్ట్రంలో పార్టీకి పునాదులు గట్టి పడుతున్న సమయంలో అధ్యక్ష పీఠాన్ని వీరోచితంగా పోరాటం చేయడంతో పాటు కార్యకర్తలను కడుపున పెట్టుకుని కాపాడే నేతకు కట్టబెట్టాలని వ్యాఖ్యలు చేశారు రాజాసింగ్. ఒక విధంగా చెప్పాలంటే ఫైటర్ కు అధ్యక్ష పీఠం కట్టబెట్టాలని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారాన్ని లేపాయి. ఫైటర్ అంటే ఎవరన్న అంశంతో పాటు ఎవరికి వ్యతిరేకంగా రాజాసింగ్ మాట్లాడారన్న చర్చ కూడా మొదలైంది. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కొన్ని కీలక వ్యాఖ్యలను చేసారు. రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను ఎక్కడా ప్రస్తావించకుండానే ఈటల రాజేందర్ ఫైటర్ అంటే ఎలాంటి ఫైటర్ కావాలి, స్ట్రీట్ ఫైటర్ కావాలా అంటూ వ్యాఖ్యనించారు. నేను ఐదుగురు సీఎంలతో ఫైటర్ చేశా, అవసరమైతే కుంభస్థలం మీద కొట్టే దమ్మున్నోడు ప్రస్తుత పరిస్థితులలో బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడు కావాలంటూ వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా సందర్భం వస్తే జేజమ్మతోనైనా కొట్లాడుతానంటూ వ్యాఖ్యానించారు. దీంతోఎంపీ, ఎమ్మెల్యే వ్యాఖ్యలు ప్రస్తుతం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కిషన్ రెడ్డి స్థానంలో బాధ్యతలు చెపట్టేందుకు పార్టీలో నలుగురు ఎంపీలతో పాటు మరికొంత సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు. కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కుతుందని భావించిన ఎంపీలలో ఒకరికి అధ్యక్ష పీఠం దక్కుతుందని భావిస్తున్న తరుణంలో పార్టీలో మొదటి నుంచి పని చేస్తున్న కొంత మంది నేతలు తమకు ఒక అవకాశం కలిపించారంటూ అధిష్టానం దృష్టిలో పడేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

# యాదాద్రిలో పెరిగిన రద్దీ



**అమ్మన్యూస్, యాదగిరిగుట్ట :** యాదాద్రి గుట్టపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. సెలవు రోజు కావడంతో సమీపంలోని వారంతా యాదాద్రీశ్వరుడిని దర్శనం కోసం విచ్చేశారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. మాడ వీధులన్నీ జనసంద్రంగా మారాయి. ఉదయం నుంచే క్యూ కాంప్లెక్స్‌లలో స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్వామివారి ధర్మ దర్శనానికి సుమారు 3 గంటల సమయం పడుతుందని అధికారులు వివరించారు. ఆదివారం కావడంతో యాదాద్రీశ్వరుడిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. దీంతో క్యూలైన్లు అన్నీ భక్తులతో నిండిపోయాయి. ఉచిత దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతుందని, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి రెండు గంటల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు పలు ఏర్పాట్లు చేశారు. కొండ కింద ఆధ్యాత్మికవాడలో గల వ్రత మండపం, పుష్కరిణి, కళ్యాణకట్ట, వాహనాల పార్కింగ్ భక్తులతో రద్దీగా మారింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూస్తున్నారు. ఇదిలా ఉండగా, వచ్చే నెల 15 లోపు యాదాద్రి గుట్టపై యాదరుషి మండపాన్ని నిర్మించనున్నట్లు ఆలయ ఈవో భాస్కర్ రావు వివరించారు. నిన్న (శనివారం) సంబంధిత ఆఫీసర్లతో కలిసి ఆయన యాదరుషి మండపాన్ని నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో భాస్కర్‌రావు మాట్లాడుతూ యాదగిరి నారసింహుడి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రంలోపు (జూలై 15న స్వాతినక్షత్రం) గిరిప్రదక్షిణ చేసే మార్గంలో భక్తుల సందర్శనార్థం యాదరుషి మండపాన్ని నిర్మిస్తామని ఆయన తెలిపారు. దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగవని అన్నారు.

# రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి



**(అమ్మన్యూస్, హైదరాబాద్):** సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. నామినేటెడ్ పోస్టులు, మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక వంటి అంశాలపై అధిష్టానంతో చర్చించే అవకాశం ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన మేరకు ఫలితాలు సాధించకపోవడంతో నామినేటెడ్ పోస్టుల భర్తీని పునస్సమీక్షించాలని అధిష్ఠానం నిర్ణయించినట్టు సమాచారం. సీనియార్టీ ప్రాతిపదికన కాకుండా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పనితీరు ఆధారంగా పోస్టులను భర్తీ చేయాలని పార్టీ పెద్దలు యోచిస్తున్నట్టు తెలిసింది. అలాగే తమతో చర్చించకుండానే నామినేటెడ్ పోస్టులు ప్రకటించారని మంత్రులు, ముఖ్యనేతలు, ఎమ్మె ల్యేలు కొందరు సీఎం రేవంత్ రెడ్డిపై అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ఆధారంగా వీటిలో మార్పుచేర్పులు ఉంటాయని అధిష్ఠానం అప్పుడు వారికి హామీ ఇచ్చింది. అలాగే మంత్రి పదవులను కూడా ఆశించే వారి సంఖ్య భారీగా ఉండటంతోఈ నేపథ్యంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# అటు అకీరా.. ఇటు ఆద్య

**(అమ్మన్యూస్, హైదరాబాద్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేసి రెండు రోజులు కూడా కాలేదు.. అప్పుడే ప్రజల సేవలో పడిపోయారు. నిత్యం ఫైల్స్, ప్రజల కష్టాలను వింటూ ఆ సమస్యలకు పరిష్కారాలు వెతుకుతున్నారు. ఇక పవన్.. కుటుంబంతో ఎక్కువ సమయాన్ని కేటాయించలేకపోతున్న విషయం తెల్సిందే. ఈ ఎన్నికల సమయం నుంచే అకీరా.. పవన్ తో పాటే ఉంటున్నాడు. ఇక పవన్ మాజీ భార్య రేణు దేశాయ్.. పవన్ కు దూరమైనా.. పిల్లలను తండ్రికి ఎప్పుడు దగ్గరగా ఉంచుతోంది. పవన్ ప్రమాణ స్వీకారం చేసిన రోజున.. రేణు పిల్లలు అకీరా, ఆద్య కూడా వచ్చారు. అయితే వీరితో ఎప్పుడు పవన్ కలిసి కనిపించలేదు. అకీరా ఉంటే .. ఆద్య ఉండదు. ఆద్య ఉంటే అకీరా మిస్ అవుతున్నాడు. ఈ ఇద్దరు అన్నాచెల్లెళ్లు.. తండ్రితో ఉన్న ఫోటో చాలా రేర్ అని చెప్పాలి. ఇక తాజగా ఆ లోటు తీరిపోయింది. ఈ ఇద్దరు అన్నాచెల్లెళ్లు తండ్రితో కలిసి దిగిన ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేసిన తరవాత క్లిక్



అనిపించిన అందమైన ఫొటో ఇది. ఈ ఫోటో చూసిన నెటిజన్లు రెండు కళ్లు చాలడంలేదని కామెంట్లు పెడుతున్నారు.

## రేపటి నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

**అమ్మన్యూస్, ఢిల్లీ :** రేపటి నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. జులై 3 వరకు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. తొలిరోజు 280 మంది లోక్ సభ ఎంపీలతో ప్రమాణస్వీకారం చేయించనున్నారు ప్రొటెం స్పీకర్ మోహతాజ్. రెండవ రోజు మిగిలిన 264 మంది ఎంపీలు ప్రమాణస్వీకారం చేస్తారు. మొదటి రోజు ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయగా..రెండో రోజు తెలంగాణ కు సంబంధించిన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. అనంతరం కొత్త లోక్ సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల ఎన్నిక ఉంటుంది.



# సూపర్ -8 గ్రూప్ -2లో ఇంగ్లాండ్ వర్సెస్ యూఎస్ఏ

## రాత్రి 8 గంటలకు మ్యాచ్... ఇంగ్లాండ్ కు చాలా కీలకం

సూపర్ -8 గ్రూప్ -2లో వెస్టిండీస్ బార్బడాస్ కెన్సింగ్ టన్ ఓవల్ మైదానంలో భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ఇంగ్లాండ్ యూఎస్ ఏ తలపడబోతున్నాయి. ఆల్రెడీ రెండు మ్యాచ్ లు ఓడిన అమెరికా కంటే ఒకటి ఓడి ఒకటి గెలిచిన ఇంగ్లాండ్ కు ఈ మ్యాచ్ చాలాకీలకం. సెమీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్ లో గెలిచి తీరాలి. లేదంటే మిగతా మ్యాచుల గెలుపోటములు నెట్ రన్ రేట్ లు చాలా తతంగ ముంటుంది. ఇంగ్లాండ్ గెలిచినా ఒక వేళ రేపటి మ్యాచ్ లో వెస్టిండీస్ గెలిస్తే రెండు జట్ల నెట్ రన్ రేట్ కీలక మవుతుంది. అటు యూఎస్ ఏ కూడా భారీ నెట్ రేట్ తో ఇంగ్లాండ్ పై గెలిచి సౌతాఫ్రరికా తో వెస్టిండీస్ ఓడి పోతే రన్ రేట్ పోటీలో యూఎస్ ఏ కు కూడా ఛాన్సుంది.



### ఇంగ్లాండ్ లో కీలక ఆటగాళ్లు

ఓపెనర్ ఫిల్ సాల్ట్ , కెప్టెన్ జోస్ బట్లర్ , జానీ బెయిర్ స్టో , మొయిన్ అలీ,హ్యారీ బ్రూక్ ,లివింగ్ స్టన్,బ్యాటింగ్ లో శ్యామ్ కరన్ జోఫ్రా ఆర్చర్ ఆదిల్ రషీద్ లు బౌలింగ్ లో చాలా కీలకం .ఓపెనర్లిద్దరు పవర్ ప్లే లో అవుట్ కాకుండా ఉంటే భారీ స్కోరుకు పునాదులు పడతాయి. యూఎస్ ఏ కంటే ఇంగ్లాండ్ జట్టు అన్ని విభాగాల్లో స్ట్రాంగ్ గా ఉంది.

### యూఎస్ఏ పోటీ ఇచ్చేనా ..?

గ్రూప్ స్టేజ్ లో ఆకట్టుకున్న యూఎస్ ఏ సూపర్ -8 లో తేలి పోయింది. ఆరోన్ జోన్స్, టేలర్,నితీష్ ,గౌస్ మిలింద్ ,కోరే యాండర్స్ సన్ ,షాడ్లే లాంటి ఆటగాళ్లు రాణిస్తున్నా సరిపోవడం లేదు. పెద్ద జట్టును ఎదుర్కోవాలంటే పెద్ద స్కోర్లు కావాలసి ఉంటుంది. బౌలింగ్ లో నేత్రావల్కర్, అలీఖాన్ ,షాడ్లే,హర్మీత్ సింగ్ లాంటి వారున్నారు.మరి యూఎస్ ఏ ఇంగ్లాండ్ కి ఏమాత్రం పోటీ ఇస్తుందో చూడాలి.

### పిచ్ అండ్ వెదర్

వెస్టిండీస్ బార్బడాస్ కెన్సింగ్ టన్ ఓవల్ మైదానం అటు బ్యాటింగ్ కు బౌలర్లకు అనుకూలమే.ఈపిచ్ పై 150 నుండి 160 రన్స్ సాధించవచ్చు.టాస్ గెలిచిన టీం మొదట బ్యాటింగ్ ఎంచుకునే అవకాశముంది.ఇక వాతావరణం విషయానికి వస్తే కొద్దిగా మేఘాలు కమ్ముకుని ఉన్నాయి.వర్షం రావడానికి కొద్ది గా ఛాన్సెస్ ఉన్నట్టు సమాచారం .ఒక వేళ వర్షం వల్ల రద్దయి రేపటి మ్యాచ్ లో సౌతాఫ్రికా పై వెస్టిండీస్ గెలిస్తే ఇంగ్లాండ్ ఇంటికి . ఒక వేళ ఓడితే ఇంగ్లాండ్ సెమీస్ కి వెళ్తుంది.

### ఇరు జట్ల అంచనా

**ఇంగ్లాండ్ :** ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ (కెప్టెన్/వికెట్ కీపర్), మొయిన్ అలీ, జానీ బెయిర్స్టో, హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్స్టోన్, సామ్ కర్రన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్, రీస్ టాప్లీ

**యూఎస్ ఏ:** స్టీవెన్ టేలర్ , యాండ్రిస్ గౌస్ ,నితీష్ కుమార్, అరోన్ జోన్స్ (కెప్టెన్) ,మిలింద్ కుమార్, ,సౌరభ్ నేత్రావల్కర్ ,షాడ్లేవన్ చాల్విక్,కోరే యాండర్సన్, నౌస్తుస్ కెంజిగే ,హర్మీత్ సింగ్ ,అలీఖాన్,

# హామీలను అమలు చేస్తున్నాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు


**అమ్మన్యూస్, నల్గొండ :** లోటు బడ్జెట్‌లో ఉన్నా, తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని ఆర్అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఆదివారం మీడియాతో మాట్లాడిన మంత్రి బీఆర్ఎస్ పదేళ్లలో చేయని అభివృద్ధి, కాంగ్రెస్ ఆరు నెలల్లో చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. రూ.వేల కోట్లు దోచుకుని గత ప్రభుత్వం కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టిందని మంత్రి ఎద్దేవా చేశారు. ఎన్‌హెచ్ 65పై అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్న 17 బ్లాక్ స్పాట్‌లను గుర్తించామని తెలిపారు. ఈ బ్లాక్ స్పాట్‌ల వద్ద తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిట్యాల వద్ద రూ. 40 కోట్ల వ్యయంతో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టామని వివరించారు. మరోవైపు చౌటుప్పల్ వద్ద రూ.140 కోట్ల వ్యయంతో మరో ఫ్లై ఓవర్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. డిసెంబర్‌లోపు ఎన్‌హెచ్ 65 ఆరు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.



రూ.30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు పూర్తి చేస్తామన్నారు. తనకు నల్గొండ, నకిరేకల్ రెండు రెండు కళ్లలాంటివని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్?లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును రానున్న మూడేళ్లలో పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయిందని విమర్శించారు. ఈ విధంగా చేస్తూ మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. లోటు బడ్జెట్‌లో ఉన్నా, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు.

# మరో అరుదైన ఘనత సాధించిన ఇస్రో

**అమ్మన్యూస్, కర్ణాటక :** ఇస్రో మరో ఘనత సాధించింది. స్వదేశీ అంతరిక్ష నౌకగా పిలుచుకునే పుష్పక్ రాకెట్ ను విజయవంతంగా ల్యాండింగ్ చేసింది. కర్ణాటకలోని చిత్రదుర్గ్‌లో ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ నుంచి ఎస్‌యూవీ తరహా రాకెట్‌ను ప్రయోగించింది ఇస్రో. గాలిలోకి ఎగిరిన తర్వాత రాకెట్ రన్‌వేపై సురక్షితంగా ల్యాండ్ అయింది. రీయూజబుల్ లాంచ్ వెహికిల్ తయారీ భారతదేశ చరిత్రలో మరో మైలురాయి అని ఇస్రో పేర్కొంది. ప్రయోగంలో భాగంగా ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ నుంచి పుష్పక్ రాకెట్ ను విజయ వంతంగా ప్రయోగించినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రూపొందించిన రీయూజ్‌డ్ లాంచింగ్ వెహికిల్‌ను ఇండియన్ నేవీ హెలికాప్టర్ ద్వారా నాలుగున్నర కిలోమీటర్ల ఎత్తు నుంచి వదిలి పెట్టింది. ఈ వెహికిల్‌లోనే రేంజ్‌ని కూడా మేనేజ్ చేసే సిస్టమ్ ఉండటంతో ఆటోమెటిక్ గా రన్‌వేకు చేరుకుంది. బ్రేక్ పారాచ్యూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్‌ల సాయంతో వెహికిల్ రన్‌వేపై సురక్షితంగా ల్యాండ్ అయింది. అయితే రీయూజ్‌డ్ లాంచింగ్ వెహికిల్ ల్యాండింగ్ వేగం సాధారణ ఎయిర్ క్రాఫ్ట్‌ల కంటే అధికం. కమర్షియల్ ఎయిర్‌క్రాఫ్ట్ 260 కిలో మీటర్ల వేగంతో ల్యాండ్ అయితే 320 కిలోమీటర్ల వేగంతో పుష్పక్ రాకెట్ రన్‌వేపైకి దూసుకొచ్చింది. స్పేస్ రీసెర్చ్‌కు వినియోగించిన రాకెట్‌లను తిరిగి వినియోగించే విధంగా రీయూజ్ డ్ లాంచింగ్ వెహికిల్ రూపొందిస్తోంది ఇస్రో. ఈ క్రమంలోనే హైస్పీడ్‌లోనూ రాకెట్ సేఫ్‌గా ల్యాండ్ అయ్యేలా 320 కిలోమీటర్ల వేగంతో ప్రయోగించారు.



# అనసూయ ఒంపులు

మాటలతోనే కాదు తన అందచందాలతో ప్రేక్షకులను అలరిస్తున్న తెలుగింటి ముద్దుగుమ్మ అనసూయ. జబర్దస్త్ కామెడీ షోతో బుల్లి తెరకు పరిచయమైన ఈ బ్యూటీ వెండితెరపై వాంటెడ్ యాంకర్ గా అలరిస్తోంది. స్టార్ యాంకర్ గా బుల్లి తెరపై కాకుండా.. వైవిధ్యమైన పాత్రలు చేస్తూ సిల్వర్ స్క్రీన్ పై తనకంటూ గుర్తింపు స్థానాన్ని సంపాదించుకుంది. ఎప్పటికప్పుడు తన ఫొటో షూట్ లతో కెమరాకు పోజులిస్తోంది. తాజాగా చీరకట్టులో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయడంతో నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# మీనా.. జలతారు వీణా

అలనాటి అందాల తారల్లో మీనా ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. మీనా తెలుగు, తమిళ చిత్రాలలో బాలనటిగా సినీరంగ ప్రవేశం చేసింది. అయితే ఇటీవల రెండో పెళ్లి వార్తలు రావడంతో మీనా తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనా .. రెగ్యులర్ గా ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. వయసు పెరుగుతున్నా తరగని అందంతో ఆకట్టుకుంటుంది ఈ చిన్నది. తాజాగా కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో నెటిజన్లు తెగ ఫిదా అవుతున్నారు.

